మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

**ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్**



410 బిలియన్ డాలర్ల సంపదతో తొలిస్థానం
రెండో స్థానానికి ఎగబాకిన ఒరాకిల్ అధినేత ల్యారీ
ఫోర్బ్స్ జాబితాలో వెల్లడి

› 6

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 15.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 10+8+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 10 ‖ వెల (Price) రూ.8.00 | చవితి

ఆదివారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-51. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి పగలు 3-51 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 1-00 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-00 నుంచి మర్నాడు ఉదయం 6-37 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-12 నుంచి సాయంత్రం 6-50 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-05 నుంచి సాయంత్రం 5-57 వరకు. అమృతకాలం: పగలు 2-19 నుంచి పగలు 3-57 వరకు. మిథున సంక్రమణం ఉదయం 6-44 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



ఇరాన్ తమ దేశంపైకి ప్రయోగించిన వందల క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేస్తున్న ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్

# యుద్ధం.. తీవ్రం

## ఇజ్రాయెల్-ఇరాన్ భీకర దాడులు

- టెల్ అవీవ్, జెరూసలేం లక్ష్యంగా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడిన ఇరాన్
- వందల డ్రోన్లు, క్షిపణులతో ప్రతీకార దాడి
- రెండోరోజూ కొనసాగిన ఇజ్రాయెల్ అటాక్
- అణు స్థావరాలు, క్షిపణి కేంద్రాలు ధ్వంసం
- ఖమేనీ నివాసం సమీపంలో భారీ పేలుళ్లు
- అమెరికాతో అణుచర్చలు అర్థరహితం: ఇరాన్
- దాడులు కొనసాగిస్తే టెహ్రాన్‌ను తగలబెడతాం.. ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరిక

దుబాయ్, జూన్ 14: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం భీకరంగా మారుతున్నది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయెల్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. శనివారం ఉదయం ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు మరణించగా, డజన్లకొద్దీ పౌరులు గాయపడ్డారు. టెల్ అవీవ్, జెరూసలేం నగరాలు లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. పలుచోట్ల భారీగా ఆస్తి నష్టం సంభవించింది. తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను టెల్ అవీవ్‌పైకి పంపిన ఇరాన్.. ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. అంతకుముందు రోజు ఇజ్రాయెల్ రెండు దఫాలుగా ఇరాన్‌లోని సుమారు 300 లక్ష్యాలపై దాడులు చేసింది. ఇరాన్‌లోని అణు స్థావరాలు, మిలిటరీ కేంద్రాలు లక్ష్యంగా ఈ దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతోపాటు, డ్రోన్లను కూడా ఉపయోగించింది. ఇజ్రాయెల్ › 3వ పేజీలో

## రేవంత్ బూతులు.. పోలీసులకు సూక్తులు!

# కేటీఆర్‌పైనే కేసులా?

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌పై నిత్యం నోరుపారేసుకుంటున్న సీఎం రేవంత్ సంగతేంది?

- ఆయన తిట్లు పోలీసులకు వినపడట్లేదా?
- సీఎంపై కేసెందుకు పెట్టరని బీఆర్‌ఎస్ ప్రశ్న
- కాంగ్రెస్ ఫిర్యాదులపై హడావుడిగా కేసులు
- విపక్ష నేతలపై పదుల సంఖ్యలో ఎఫ్‌ఐఆర్
- బీఆర్‌ఎస్ నేతల ఫిర్యాదులు బుట్టదాఖలు



- ఒక్కొక్క నా కొడుకుని పండవెట్టి తొక్కి పేగులు తీసి మెడలేసుకొని ఊరేగుతం బిడ్డా..
- ఓ సన్నాసోడా.. సోయిలేనోడా.. సవట.. దద్దమ్మ.. దిక్కుమాలినోడా.. దివానా..
- హౌలా పోరల్ని.. ఆ పోరల్ని ఊరిమీదికి అట్ల ఇడిసినవ్ అని చెప్పలేదా అసెంబ్లీల..
- ఈ సన్నాసి.. ఈ రండ..
- స్ట్రేచర్ ఉన్నాయన స్ట్రెచర్ మీదికి పోయిండు. స్ట్రెచర్ మీది నుంచి మార్చురీకి పోతడు రేపు పొద్దుగాల.

పలు సందర్భాల్లో ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్‌ను, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోటి వెంట వచ్చిన తిట్ల దండకమిది! రేవంత్‌రెడ్డిని తిట్టారన్న కారణంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పోలీసులు కేసు పెట్టారు. మరి ఇంత జుగుప్సాకరంగా తిట్లు తిడుతున్న సీఎం రేవంత్‌రెడ్డిపై ఎన్ని కేసులు పెట్టాలి? ఒకవేళ తిట్లపై కేసులు పెట్టాల్సిన పరిస్థితే వస్తే సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రత్యేకంగా కేసుల పుస్తకమే తయారు చేయించాలి.

హైదరాబాద్, జూన్ 14(నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తిట్టారనే సాకుతో మాజీ మంత్రి కేటీఆర్‌పై శుక్రవారం సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. అదీ ఆగమేఘాలపైన! కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేయడమే ఆలస్యం.. కేటీఆర్‌పై ఎఫ్‌ఐఆర్ తయారు చేసిన పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ నేతలు చేసిన ఫిర్యాదులపై ఉరుకులు పరుగుల మీద స్పందిస్తున్న పోలీసులు, సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్ష పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై కిక్కురుమనడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని ఫిర్యాదులు చేసినా వాటిని బుట్టదాఖలు చేస్తున్నారే తప్ప ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిందీ లేదు.. కేసు పెట్టిందీ లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కేటీఆర్‌పై › 2వ పేజీలో

### కేటీఆర్, కౌశిక్‌రెడ్డిపై కేసులు

అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఫిర్యాదు › 2




# గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్

- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు చిరునామాగా నగరం
- ఎంఎన్‌సీలను ఆకర్షించడంలో దేశానికే దిక్సూచి
- నగరంలో 355 జీసీసీలు.. 3 లక్షల మందికి ఉపాధి
- స్టార్టప్ కల్చర్‌లో బెంగళూరును దాటేస్తూ పరుగులు
- బీఆర్‌ఎస్ హయాంలో తీసుకొన్న నిర్ణయాలే కారణం
- నైపుణ్యం, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాల్లో హైదరాబాద్ బెస్ట్ అంటున్న పారిశ్రామికవేత్తలు

**జీసీసీలకు అడ్డా హైదరాబాద్**

**355** హైదరాబాద్‌లో ఉన్న మొత్తం జీసీసీలు

**18** దేశంలో ప్రారంభమయ్యే ప్రతీ 100 జీసీసీల్లో హైదరాబాద్‌లో కొలువుదీరేవి

**35.7%** ఐదేండ్లలో నగరంలో నమోదైన పెరుగుదల

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ విజన్.. కేటీఆర్ మిషన్.. వెరసి బీఆర్‌ఎస్ హయాంలో ఐటీరంగంలో తెలంగాణ నూతన చరిత్రను లిఖించింది. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులు నాలుగు రెట్లు పెరుగడమే దీనికి రుజువు. ఇది ఒక్కరోజులో జరిగింది ఏమీ కాదు.. కొత్త రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని › 2వ పేజీలో

## 'సుంకిశాల' కూలినా కనిపించదా?

### కాళేశ్వరంపై రాద్ధాంతం.. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం



- ఎస్ఎల్బీసీలో 8 మంది చనిపోయినా స్పందనేది?
- సొరంగం కుప్పకూలినా పట్టించుకోని కేంద్రం
- కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పగుళ్లు వస్తే గాయి
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నోరెత్తని రాష్ట్ర బీజేపీ
- రేవంత్‌కు ముల్లుగుచ్చుకుంటే ఆ పార్టీ నేతలకు నొప్పి
- ఏపీ జల దోపిడీ విషయంలోనూ నోరెత్తకుండా కూడబలుక్కొని తెలంగాణకు తీరని అన్యాయం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజం

రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వానికి ముల్లుగుచ్చుకుంటే బీజేపీ నాయకులకు నొప్పి లేస్తున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టుల నిర్మాణంలో నష్టాలు, అవినీతి వ్యవహారాలపై నోరు మెదపకుండా వంతపాడుతున్న బీజేపీ నేతలు.. బీఆర్‌ఎస్‌పై మాత్రం ఒంటికాలిపై లేస్తున్నరు. ఏపీ జల దోపిడీ విషయంలోనూ నోరెత్తకుండా కూడబలుక్కొని తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నరు. -నిరంజన్‌రెడ్డి › 3




# సాహో సఫారీలు

## డబ్ల్యూటీసీ టైటిల్ కైవసం

- ఫైనల్లో ఆస్ట్రేలియాపై అద్భుత విజయం
- మార్క్‌రమ్ సూపర్ సెంచరీ
- 27 ఏండ్ల ఐసీసీ ట్రోఫీ నిరీక్షణకు తెర

దక్షిణాఫ్రికా క్రికెట్‌లో నూతన అధ్యాయం! ఏండ్లకు ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీని సఫారీలు సగర్వంగా ఒడిసిపట్టుకున్న క్షణం. 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచిన వైనం. చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్న సందర్భం. నిర్దేశిత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా..ఎయిడెన్ మార్క్‌రమ్(136) సూపర్ సెంచరీతో అపురూప విజయం అందుకున్న సమయం. దుర్భేద్యమైన ఆసీస్ బౌలింగ్‌కు ఎదురొడ్డి నిలుస్తూ మార్క్‌రమ్ వీరోచిత పోరాటం అసమానం. దిగ్గజాలకు సాధ్యం కాని అనితరసాధ్యమైన రికార్డును సొంతం చేసుకున్న తెంబా బవుమా నాయకత్వానికి అభిమానుల నీరాజనం. చోకర్స్ ట్యాగ్‌ను చెరిపేస్తూ దక్షిణాఫ్రికా కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన వేళా విశేషం. › 6



మరో ఏడాది వరకు

### ఆధార్ ఉచిత అప్‌డేట్

న్యూఢిల్లీ, జూన్ 14: ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) గుడ్‌న్యూస్ అందించింది. ఆన్‌లైన్‌లో ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి శనివారం (జూన్ 14)తో గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాదిపాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఆధార్‌ను అప్‌డేట్‌గా ఉంచేందుకు 'మై ఆధార్ పోర్టల్' ద్వారా డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది.

# ఏడాది దాటిందో మొత్తం కట్టాల్సిందే!

### గోల్డ్‌లోన్‌కు బ్యాంకుల కొత్త నిబంధన

- 12 నెలల్లో రుణం కట్టకపోతే డిఫాల్టర్
- మరో 5 నెలలు దాటితే బంగారం వేలం
- రిజర్వ్ బ్యాంక్ డ్రాఫ్ట్ మార్గదర్శకాలు



హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): 'మీకు గోల్డ్‌లోన్ కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు చూడటానికి బాగుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్‌లోన్లు ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు బంగారు రుణాలపై కఠిన నిబంధనలు విధించాయి. ఈ నూతన నిబంధనలు గోల్డ్‌లోన్ తీసుకునేవారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు ప్రజల పాలిట పిడుగులా మారాయి. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం బ్యాంకుల నుంచి బంగారం కుదువబెట్టి తీసుకొనే రుణగ్రస్తులు ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గోల్డ్‌లోన్ తీసుకొని ఏడాది దాటిందో మొత్తం కట్టాల్సి ఉంటుంది. కాబట్టి ఆర్థిక పరిస్థితులను ముందే అంచనా వేసుకొని గోల్డ్‌లోన్ › 2వ పేజీలో





యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాసం.. నాలుగో అంతస్థులో ఉరేసుకున్న పనిమనిషి గంధమల్ల రవి (ఫైల్)

# ఎమ్మెల్యే బీర్ల నివాసంలో అనుమానాస్పద మృతి!

### నాల్గో అంతస్థులో ఉరేసుకున్న పనిమనిషి

- బ్యాంకు రుణం కట్టలేకే చనిపోయాడంటున్న పోలీస్
- రవి ఆత్మహత్య బాధాకరం: ఎమ్మెల్యే అయిలయ్య
- ఎమ్మెల్యేపై హత్యకేసు నమోదు చేయాలి: బీఆర్‌ఎస్

యాదగిరిగుట్ట, జూన్ 14: కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాసంలో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఎమ్మెల్యే స్వగ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురానికి చెందిన గంధమల్ల రవి (37) యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే ఇంటి నాలుగో అంతస్థులో ఉన్న రేకుల షెడ్డులో శాలువాతో ఉరివేసుకున్నాడు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకోగా శనివారం ఉదయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా.. సైదాపురానికి చెందిన గంధమల్ల రవి, అతడి భార్య నవిత, › 3వ పేజీలో